కాఫీక్లబుల్ మరగి.

" నీకెవరుచెప్పారు ? అవునుకాని నీకుకూడ వేళాకోళమే, మణిమణి ప్రాణంతీస్తున్నావు. రేపు నుంచి అన్నావంటే లెంపవ్వాడిపోతుంది జాగ్రత్త

" లెంపవ్వాడగొట్టినప్పుడు చూద్దాంలెండి "

" ఏడిసావులే, ఏంచేస్తావు "

" మాటలుమాత్రం తిన్నంగారానియ్యండి. మిమ్మల్ని మణిగారంటె కోపంరాలేదూ, మరి. నన్నుఅంటె నేవూరుకొంటానా.

" ఏడిశావులే. అతికప్రసంగంచెయ్యకు నిద్ర వస్తుంది "

" ఏమండి ఏడిశావులే అంటారెందుకు అస్త మానం. నేనేడిస్తే మీకుచూద్దామనియున్నదా"

" నీకోనమస్కారంచేస్తాగాని నిద్రపోనియ్యి"

" అవునుకాని మణిగారు అసలుసంగతి విడ చిపెట్టి, యిందులో దింపారేమిటి "

" అసలుసంగతేమిటీ "

" ప్లేటుసంగతి "

" ఆప్లేటువేస్తే నాకువల్లు కంపరమెత్తుతుంది మాఅందరను అన్నట్లుకాదుమరి. అదికాకవాడు వేయవచ్చా ఆప్లేటు? వాడు వెదవకాకపోతే ఆప్లేటు వేసుకొంటాడా కాఫీహోటల్లో "

" గుమ్మడికాయలుదొంగంటె భుజములుత డుముకొన్నాడట. అట్లా మీరెందుకండి "

" మణి అనవద్దన్నానా. ఓనమస్కారము చాలకపోతే ఇంకోటి తీసుకొని మణిఅనటంమా నివెయ్యి "

(గ్రామఫోనుకు కీయిచ్చి) " కాఫీక్లబుల్ మ రగి " అనుప్లేటు వేయును "

" అబ్బ నీయిష్టమొచ్చినన్ని పేర్లుపెట్టిపిలువు ఒప్పుకొంటాకాని ఆప్లేటు తీసివెయ్యి.

" అంతకష్టముగావుంటే మీరువినకండి "

" యింకసిగరెట్టు కాల్చనుగాని ఆప్లేటు తీసి వెయ్యి "

" మరి కాఫీహోటలో "

" అదీమానివేస్తాకాని "

" మరి నాకునమ్మకమేమిటి "

" నామాటే నీవునమ్ము. ఇంక ఎప్పుడూ వెళ్ళను. కాల్చను. లెంపలు వేసుకొంటాను. (అని వేసుకోబోవును)

(వద్దంటూ చేతులుపట్టుకొనును) " ముమ్మాటికి మానివేస్తారా ? "

" తప్పకుండా మానివేస్తా "

" అటయితే ఈప్లేటు తీసివేయనా ? "

" తీసివేయుటమేకాదు. బద్దలుకొట్టెద్దూ "

" మరి బద్దలుకొడితే మళ్ళీమీరు హోటళ్ళుమరుగుతారేమో "

" మరగను. బద్దలుకొట్టెయ్యి "

(ఇదుగోబద్దలుకొట్టుతున్నా అని చేతితో పట్టుకొని పైకిఎత్తును ప్లేటును) " ముక్కలన్ని ఏరండి "

" ఎందుకు "

" శీలుమందుకన్న వుపయోగిస్తాయి. ఓముక్కన్న పోనియ్యవద్దు జాగ్రత్తగా చూడండి బద్దలు కొడుతున్నా.

చెల్లూరి వీరభద్రరావు.

# వీరయ్య వీధి నాటకం.

వీరయ్యకు వీధినాటకము అంటే చాలాసరదా. ఒకరోజున వాళ్ల వీధిలో నాటకంవెయ్యంచాలి అనుకొన్నాడు. కాని పైకములేదు. ఏలాగురాయని ఆలోచించినాడు. అంతట్లో వాళ్ళింటికి ఎదురుగానున్న వెంకయ్య ఆదారిని పోతూ వుంటె, ఒరే, యిల్లాగాయని పిల్చాడు.

వెంకయ్య:—ఎందుకురాఅన్నాడు.

వీరయ్య:—మనవీధిలో నాటకం వెయ్యించాలి. డబ్బులేదు ఎలాగన్నాడు.

వెంకయ్య:—ఓరి? దీనికేనా ఇంతఆలోచన మనఊరిలోని కుఱ్ఱవాళ్ళనందరిని పోగుచేసి వేసేద్దామురా.

వీరయ్య:—బలేఆలోచన ఆలోచించినావురా? ఈసారి డబ్బుఅక్కరలేదు. మొగానికివేసుకొనె రంగు కొనుక్కొంటె చాలు ?

వెంకయ్య:—సరే అని కుఱ్ఱవాళ్ళందరిని పోగేసి ? ఒరే ? అబ్బాయిలారా ? మనవీధిలో మీరంతాకలసి నాటకం వెయ్యాలిరా?

కుఱ్ఱోళ్లు:—నాటకంఅంటే ఏంటిఅన్నారు.

వెంకయ్య:—మనఊరిలో భాగోతులు యిదివరకువచ్చి మన సన్నాసిగారింటిదగ్గ రేసారే అల్లాంటిది.

కుర్రోళ్లు:—ఓసింతేనా ? అల్లాంటిదైతే యేస్తాం అన్నారు.

వీరయ్య:—అల్లాగైతే ఎవరేసేపాట్ల వారు నేర్చుకోండాని అన్నాడు.

వెంకయ్య:—సరే బాగుందికాని నాటకం మాత్రము త్వరగా ఈపట్లో వేసేయ్యాలిరా అన్నాడు.

కొన్నిరోజులు పోయినతరువాత వీరయ్య ఇంటిలో కూతురు పెండ్లి వచ్చినది. పెండ్లిపందిటిలోనే నాటకం వెయ్యించాలి అనుకొన్నాడు.

వీరయ్య:—ఆవేళ రాత్రి కుర్రోళ్లుఅందరితోను చెప్పేడు.

కుర్రోళ్ళు:—మేమంతా చిద్ధముగా ఉన్నాము అన్నారు.

వెంకయ్య:—ఒరే మనకు తెరల్లేవు. ఏలాగు రాఅన్నాడు

వీరయ్య:—తెరల్లేకపోతే మనశాలువాలు ఉన్నాయికదూ ? అని శాలువాలు తెచ్చికట్టేసేడు.

వెంకయ్య:—ఒరే అన్ని బాగానేఉన్నాయి కాని ఆడవేషానికి జుట్టులేకు ఎల్లాగరాఅన్నాడు.

వీరయ్య:—జుట్టులేకపోతే జనపనారకునల్ల రంగువేసి కట్టేద్దామన్నాడు.

వెంకయ్య:—అల్లాగయితే జుట్టు నేనుతయారుచేస్తానురా అని తయారుచేసినాడు.

వీరయ్య:—ఈపాటికి నాటకం మొదలుపెట్టుదామన్నాడు.

(అప్పుడు శాలువాసీనరుఎత్తేరు)

వూళ్ళో జనమందర్ని చూచేసరికి పాత్రిధారులు ఎవరేసం పాటం అభ్యమరచిపోయి ఎత్తిమొఖాలు వేసి చూస్తున్నారు. తెర వెనుకనున్న పాంటెంగు పంతులుగారు చెప్పకం మొదలుపెట్టనారు. పాత్రిధారులు తెరముందర అనడం మొదలుపెట్టేరు. ఈరకముగా నకమునాటకం జరిగేసరికి ఉపద్రిముగా గాలిమబ్బులు మొదలుపెట్టేయి. అంతట్లో గాలివాన ప్రివేసించినది. వెంటనేవీరయ్య వెంకయ్య మొదలగువారు తలకొక పందిరిస్తంభము కదలకుండ కౌగిలించి పట్టుకున్నారు. అంతలో వీరయ్యమీద టపేలున ఒక పందిరిస్తంభమువిరిగి పడినది. ఆదెబ్బతో గీ లంకణాలు చేసినాడు.

మానేపల్లి సుబ్బారావు.